రామ రామ రామ ఉయ్యాలో..

- విద్యా సంస్థల్లో ముందస్తు వేడుకలు
- తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చిన ఉపాధ్యాయులు, విద్యార్థులు
- ఆటాపాటలతో పాఠశాలల్లో సందడి
- సంప్రదాయ దుస్తుల్లో అలరించిన ఆడబిడ్డలు

చెన్నారావుపేట: పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న చిన్నారులు

పోచమ్మమైదాన్: ప్రభుత్వ చార్‌బౌళి పాఠశాలలో..

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: రామ రామ రామ ఉయ్యాలో అంటూ ఆడబిడ్డలు సందడి చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు బుధవారం నుంచి దసరా సెలవులు ఉండడంతో జిల్లావ్యాప్తంగా మంగళవారం విద్యా సంస్థల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థినులతో కలిసి తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. అనంతరం స్కూళ్ల ఆవరణల్లో బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆటపాటలతో అలరించారు. ఇందులో భాగంగా నర్సంపేట మండలంలోని లక్నేపల్లి బాలాజీ టెక్నో స్కూల్, గురిజాల, కమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో వేడుకలు జరిగాయి. కరీమాబాద్ అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని విద్యానగర్‌లోని చాణక్య పాఠశాల టీచర్లు, పిల్లలు ఆడిపాడారు. నెక్కొండలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, గౌతమి విద్యానికేతన్, విద్యోదయ పాఠశాలలో సంబురాలు జరిగాయి. నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. విద్యార్థినులు బతుకమ్మలను పేర్చి.. గౌరమ్మను తయారు చేసి, డీజే సౌండ్స్ మధ్య ఆడిపాడారు. రావణవధ ప్రతిమ తయారు చేసి కాల్చారు. ఖానాపురం మండలంలోని మంగళవారిపేట, బుధరావుపేట, అశోక్‌నగర్, దబీర్‌పేట ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. రాయపర్తిలోని లహరి పబ్లిక్ స్కూల్‌లో ముందస్తుగా పితృ అమావాస్య, ఎంగిలిపూల బతుకమ్మ, సద్దుల బతుకమ్మ, దసరా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పర్వతగిరిలోని విజ్‌డమ్ హైస్కూల్‌లో బతుకమ్మ ఉత్సవాలు జరిగాయి. అలాగే, ప్రభుత్వ పాఠశాలల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. చెన్నారావుపేట మండలంలోని జల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. అనంతరం ఇటీవల ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన హెచ్ఎం సరళను ఉపాధ్యాయులు సన్మానించారు. నల్లబెల్లిలోని కారుణ్యజ్యోతి పాఠశాలతో పాటు శ్రీవిద్యాకేతన్‌లో ముందస్తుగా ఉపాధ్యాయులు, విద్యార్థులు బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు. ఖిలావరంగల్ రోడ్డులోని టాలెంట్ స్కూల్‌లో టీచర్లు, విద్యార్థులు సందడి చేశారు. వరంగల్ తిలక్‌రోడ్డులోని స్కాలర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థినులు, ఉపాధ్యాయినులు బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు. ఎల్‌బీనగర్‌లోని ప్రభుత్వ చార్‌బౌళి పాఠశాల ఆవరణలో విద్యార్థినులు బతుకమ్మ ఆడారు. వరంగల్‌లోని సరస్వతి హైస్కూల్‌లో బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. హెచ్ఎం మార్త యుగేంధర్‌రావు తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేశారు. వరంగల్ పైడిపల్లిలోని నలంద హైస్కూల్ జరిగిన సంబురాల్లో వడుప్సా (ట్రస్మా) వరంగల్ డివిజన్ అధ్యక్షుడు బొల్లం కనకయ్య పాల్గొన్నారు. 3వ డివిజన్ కొత్తపేట క్రాస్‌రోడ్డులోని ఎన్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ పాఠశాలలో బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అనంతరం విద్యార్థినులకు ఎన్ఎస్ఆర్ విద్యాసంస్థ చైర్మన్ నాయినేని సంపత్‌రావు బహుమతులు ప్రదానం చేశారు.

నర్సంపేట రూరల్: బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న విద్యార్థులు

ఖానాపురం: మంగళవారిపేటలో ఉపాధ్యాయినులతో కలిసి బతుకమ్మ వేడుకలు జరుపుకుంటున్న విద్యార్థులు

బహిరంగ ప్రకటన

ఇందు మూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు ఆగు శ్రీ నమిండ్ల జోసెఫ్, తండ్రి: సుబ్బయ్య, వయస్సు: 68 సం॥ రాలు, వృత్తి: రిటైర్డ్ ఉద్యోగి, నివాసం: ఇంటి నెం.31-1-19, కోమటిపల్లి, హనుమకొండ జిల్లా, గారి కోరిక మేరకు ఈ ప్రకటన ఇవ్వడమైనది. నా క్లయింటు తన యొక్క ఇంటి నెం.31-1-19, నుండి గోపాల్‌పూర్, హనుమకొండకు జిరాక్స్ కాపీలు తీయుటకు తన బండిపై వస్తున్న క్రమంలో తన దగ్గర ఉన్న నోటరైజ్డ్ అగ్రిమెంట్ ఆఫ్ సేల్ (లింకు డాక్యుమెంట్), తేది:13-12-1991, నోటరైజ్డ్ నెం.4185 / 1991, గల ఓరిజినల్ డాక్యుమెంట్ దారిలో ఎక్కడో పోయినది. ఎంత వెతికినా దొరకలేదు. కె.యూ.సి. పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా, సర్టిఫికేట్ ఇవ్వడమైనది. కావున ఎవ్వరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రసు వారికి ఇవ్వగలరు. ఇచ్చిన వారికి తగిన పారితోషికము ఇవ్వబడును. అలాకాకుండా ఇట్టి ఓరిజినల్ డాక్యుమెంట్ ద్వారా ఏలాంటి చట్టవ్యతిరేకంగా ఉపయోగించినచో చట్టరీత్యా చర్య తీసుకొనబడును. ఇట్టి ఓరిజినల్ డాక్యుమెంటును ఉపయోగించుకొని ఏలాంటి తప్పుడు డస్తావేజులు సృష్టించిన అవి చెల్లనివు మరియు నా క్లయింటుకు చట్టరీత్యా వర్తించవు.

షెడ్యూలు ఆస్తి : వరంగల్ జిల్లా, హనుమకొండ (M), కొమటిపల్లి(V), సర్వే నెం.501, విస్తీర్ణం.485 చ.గజాలు ఆస్తికి హద్దులు: తూర్పు: 15 ఫీట్ల రోడ్డు, పడమర : పి. వెంకట్రాజుమ్ గారి భూమి, ఉత్తరం: పి. వెంకట్రాజుమ్ గారి భూమి, దక్షిణము : S.మల్లేశ్వరప్రసాద్ & పాండురంగారావు గార్ల భూమి.

(ఈ ప్రకటన నా క్లయింటు కోరిక మేర ఇవ్వడమైనది)

Sd/- **M. JITHIN PRASAD,** ADVOCATE
H.No.11-25-584, Kothawada, Warangal.

ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయండి

- ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి
- అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలి
- సమస్యలుంటే తమ దృష్టికి తేవాలి
- సమీక్షలో మంత్రి కొండా సురేఖ

కరీమాబాద్, అక్టోబర్ 1: ఉర్సు రంగలీలా మైదానంలో నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ, దసరా వేడుకలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. కలెక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో ఉర్సు రంగలీలా మైదానంలో మేయర్ గుండు సుధారాణితో కలిసి మంత్రి మంగళవారం పలు శాఖల అధికారులతో సమీక్షించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సురేఖ సూచించారు. కుడా, వరంగల్ మహానగరపాలక సంస్థ, పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్, ఫైర్, మెడికల్ అండ్ హెల్త్, ఆర్టీసీ, ఐఅండ్‌పీఆర్, రోడ్లు భవనాల శాఖల అధికారులు ఉత్సవాల సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఏర్పాట్లలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అవాంఛనీయ ఘటనలు, ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కమిటీ సభ్యులు, కలెక్టర్‌కు మంత్రి పలు సూచనలు చేశారు. అనంతరం మేయర్ గుండు సుధారాణి, ఉన్నతాధికారులను కమిటీ సభ్యులు సత్కరించారు. సమీక్షలో కార్పొరేటర్లు మరుపల్ల రవి, పల్లం పద్మ, దసరా కమిటీ అధ్యక్షుడు నాగపురి సంజయ్‌బాబు, ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, కోశాధికారి మండ వెంకన్నగౌడ్, సహాయ కోశాధికారి వెలిదె శివమూర్తి, ట్రస్టు అధ్యక్షుడు వంగరి కోటేశ్వర్, ఉపాధ్యక్షులు గోనె రాంప్రసాద్, వొగి లిశెట్టి అనిల్, ఎన్ రంజిత్, పి.సందీప్, దామెరకొండ వెంకటేశ్వర్లు, కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి సురేఖ, మేయర్ సుధారాణి

ఎర్రబెల్లి పరామర్శ

రాయపర్తి/పర్వతగిరి, అక్టోబర్ 1: రాయపర్తి మండలంలోని పెర్కవేడుకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ ఎంపీటీసీ బండి అనూష భర్త రాజబాబు సికింద్రాబాద్‌లోని యశోద దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు యశోద దవాఖానకు చేరుకుని బండి రాజబాబు, అనూష దంపతులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. రాజబాబుకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఆదేవిధంగా ఆరెగూడేనికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త వరికెల కరుణాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి నివాసానికి చేరుకుని కరుణాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతేకాకుండా పర్వతగిరి మండలంలోని చింతనెక్కొండకు చెందిన మాజీ ఎంపీటీసీ సోదరుడు, కానిస్టేబుల్ విజేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణింగా, బాధిత కుటుంబాన్ని ఎర్రబెల్లి పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కొంకపాకలో ననుమాస రాంబాయి, గోపనపెల్లిలో జన్ను నర్సయ్య తల్లి మృతి చెందగా పరామర్శించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ మనోజ్‌కుమార్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ కర్నిళ్ల మోహన్‌రావు, సూర రమేశ్, మాజీ ఉపసర్పంచ్ దేవేందర్ ఉన్నారు.

రాయపర్తి: రాజబాబు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

LAL BAHADUR COLLEGE, P.G. CENTRE :: WARANGAL
(Sponsored and Managed Jointly by Osmania Graduates Association and Exhibition Society, Hyderabad)
Approved by AICTE, New Delhi & Affilated to Kakatiya University
Accredited twice with "A" Grade by NAAC

ADMISSION NOTIFICATION FOR CATEGORY "B" SEATS FOR THE ACADEMIC YEAR 2024-2025

Course	ICET Counselling Code	Intake	Category 'B' Seats (30%)
MBA	LBHC	120	36

Application forms for **Management Quota** can be taken from the office on all working days and interested candidates may attend for Admissions in the college office on **4th October, 2024 at 3.00 pm**

Dr. P. SREENATH, I/e Director - 984915208 | Dr. ARUNA D.H. RAO, Principal | Sri DHEERAJ KUMAR JAISWAL, Secretary-cum-Correspondent

LAL BAHADUR COLLEGE : POST-GRADUATE CENTRE
(Sponsored and Managed Jointly by Osmania Graduates Association and Exhibition Society, Hyderabad)
Affilated to Kakatiya University - Accredited twice with "A" Grade by NAAC
WARANGAL - 506 007 (Phone No. 0870-2955880)

MANAGEMENT QUOTA (CATEGORY - B) SEATS ARE AVAILABLE
IN FOLLOWING COURSES: **M.Com, M.Com (C.A), M.Sc. (Maths), M.Sc. (Physics), M.Sc (Chemistry) & M.Sc (CS)**

Eligibility : Candidates with 50% and above marks in Degree (or) Qualified in TGCPGET - 2024

Dr. ARUNA D.H. RAO, Principal | Sri DHEERAJ KUMAR JAISWAL, Secretary-cum-Correspondent

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

CHANGE OF NAME
★I, **KANTHA RAO VINAYAK RAO GANTI** S/o **GANTI VINAYAKA RAO,** R/o. H.No. 5-10-135, Kishanpura, Hanamkonda, Hanumakonda-506001., Telangana, India have changed my name to **KANTHA RAO GANTI** and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, **GANTI RAVI KUMAR KANTHA RAO** S/o **KANTHA RAO GANTI,** R/o. H.No. 5-10-135, Kishanpura, Hanamkonda, Hanumakonda-506001., Telangana, India have changed my name to **RAVI KUMAR GANTI** and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★ I **Potireddy Ravinder** (old Name), H.No. 8-2-70/43A. Writer Basthi, Gollagudem, kothagudem Bhadradri kothagudem-507101, Telangana, India,have changed my name **Potireddy Ravinder Reddy** to **Pothireddy Ravindar Reddy** (New name), S/o **Potireddy Papi Reddy.**
NTW-000

CHANGE OF NAME
★I **Potireddy ShriLata W/o Pothireddy Ravindar Reddy** (old Name) H.No. 8-2-70/43A. Writer Basthi Gollagudem, kothagudem, Bhadradri kothagudem-507101, Telangana, India, have changed my name **Potireddy ShriLata** to **Pothireddy Sri Latha** W/o **Pothireddy Ravindar Reddy** (New Name).
NTW-000

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

'అక్రమ పట్టాను రద్దు చేయాలి'

చెన్నారావుపేట, అక్టోబర్ 1: లింగగిరి గ్రామానికి చెందిన సముద్రాల సుదర్శనాచార్యులు అక్రమంగా చేసుకున్న పట్టాను రద్దు చేయాలని లింగగిరి మాజీ సర్పంచ్ మాదారపు భాస్కర్ కోరారు. మంగళవారం తహసీల్దార్ ఫణికుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సుదర్శనాచార్యులుకు 15 గుంటల భూమి ఉండగా, అక్రమంగా 4.90 ఎకరాల భూమిని పట్టా చేసుకున్నాడని ఆరోపించారు.

రేపు మంత్రి సీతక్క పర్యటన

పర్వతగిరి, అక్టోబర్ 1: మండలంలో మంత్రి సీతక్క గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు హాజరు కానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు తెలిపారు. మంత్రి సీతక్క పర్యటనను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు.

బొడ్డెమ్మకు ఘనంగా వీడ్కోలు

గీసుగొండ/చెన్నారావుపేట, అక్టోబర్ 1: గీసుగొండ, చెన్నారావుపేట మండలాల్లో మంగళవారం బొడ్డెమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గీసుగొండ మండలం మచ్చాపురంలోని యాదవకాలనీలో చివరి రోజు మహిళలు పోయిరా బొడ్డెమ్మ అంటూ చెరువులో నిమజ్జనం చేశారు.

తాగునీటి సమస్య తీర్చాలి

కరీమాబాద్, అక్టోబర్ 1: తమ డివిజన్లలో తాగునీటి సమస్య తీర్చాలని కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, సోమిశెట్టి ప్రవీణ్ కోరారు. ఈ మేరకు మంగళవారం వారు రంగశాయిపేటలోని వాటర్‌ట్యాంకు కార్యాలయంలో డీఈ రాజ్‌కుమార్‌ను కలిసి కోరారు. 34, 35, 37, 38 డివిజన్ల ప్రజలు, ప్రజాప్రతినిధులు బల్దియా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 10 రోజుల్లో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపుతానని బల్దియా అధికారులు హామీ ఇచ్చినట్లు ప్రజాప్రతినిధులు తెలిపారు.

విద్యార్థులు సోదరభావంతో మెలగాలి

కరీమాబాద్, అక్టోబర్ 1: విద్యార్థులు సోదరభావంతో మెలగాలని ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి మాధవరావు అన్నారు. రంగశాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ విద్యార్థులు కలిసిమెలిసి ఉండాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

కారు ఢీకొని కానిస్టేబుల్‌కు గాయాలు

గీసుగొండ, అక్టోబర్ 1: కారు ఢీకొని కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలైన ఘటన కొమ్మాల శివారు వెంకటేశ్వర రైస్‌మిల్ వద్ద మంగళవారం రాత్రి జరిగింది. కానిస్టేబుల్ చంద్రశేఖర్ నైట్ డ్యూటీ పెట్రోలింగ్‌లో భాగంగా బైక్‌పై గీసుగొండ నుంచి కొమ్మాల నర్సింహస్వామి టెంపుల్ వైపు వెళ్తున్నాడు. నర్సంపేట నుంచి వరంగల్‌కు వెళ్తున్న కారు ఎదురుగా ఢీకొట్టడంతో గాయపడ్డాడు. అంబులెన్స్‌లో అతడిని ఎంజీఎం దవాఖానకు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ఖానాపురం, అక్టోబర్ 1: రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలైన ఘటన చిలుకమ్మనగర్ శివారులో మంగళవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పెగడపల్లికి చెందిన మధు నర్సంపేటలోని హాస్టల్‌లో ఉంటున్న తన ఇద్దరు పిల్లలను బైక్‌పై తీసుకొని ఇంటికి వెళ్తున్నాడు. చిలుకమ్మనగర్ శివారులోకి చేరుకోగానే కొత్తగూడ నుంచి నర్సంపేట వైపు వెళ్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో మధు కాలుకు తీవ్ర గాయం కాగా, ఇద్దరు పిల్లలు స్వల్పంగా గాయపడ్డారు. వారిని వరంగల్‌కు తరలించారు.

'బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి'

పర్వతగిరి, అక్టోబర్ 1: గ్రీన్‌ఫీల్డ్ హైవే బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు. ఈ మేరకు మంగళవారం పర్వతగిరి, గీసుగొండ, సంగెం మండలాల గ్రీన్‌ఫీల్డ్ హైవే బాధితులు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కలిసి వినతిపత్రం అందజేశారు. బాధితులకు నష్టం జరగకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు.

ఉమ్మడి వరంగల్ ప్రత్యేకాధికారిగా వినయ్ కృష్ణారెడ్డి

హనుమకొండ, అక్టోబర్ 1: రాష్ట్రంలో పది ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేక అధికారులుగా సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమించింది. ఈ మేరకు రాష్ట్ర సర్కారు ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా (వరంగల్, హనుమకొండ, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలు)కు ప్రత్యేక అధి కారిగా హెచ్‌అండ్‌ఎఫ్‌డబ్ల్యూ శాఖ జాయింట్ సెక్రటరీ టీ వినయ్ కృష్ణారెడ్డిని నియ మించారు.

ఆలయ భూములకు సర్వే

వరంగల్‌చౌరస్తా, అక్టోబర్ 1: గిర్మాజీపేట శ్రీభూ నీలాదేవి సహిత గోవిందరాజులస్వామి ఆలయ భూములను దేవాదాయ, మున్సిపల్, రెవెన్యూ విభాగాల అధికారులు మంగళవారం సర్వే నిర్వహించారు. 27వ డివిజన్ పరిధిలోని ఆలయ భూములను అధికారులు సర్వే చేశారు. త్వరలో సర్వే పూర్తి చేసి కొండపైకి రోడ్డుమార్గం పనులకు ఆటంకం కలుగకుండా పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.

నెక్కొండలో గుర్తుతెలియని మృతదేహం

నెక్కొండ, అక్టోబర్ 1: మండలకేంద్రంలోని ఎరుకలవాడ సమీపంలో ఫ్లై ఓవర్ కింద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం ఉన్నట్లు నెక్కొండ ఎస్సై మహేందర్ మంగళవారం తెలిపారు. సుమారు 40 ఏళ్ల వయస్సు, భిక్షాటన చేసుకునే వ్యక్తిగా భావిస్తున్నామన్నారు. కార్యదర్శి సదానందం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 8712685236 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

మృతదేహం

బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ పరిధులను పరిశీలించాలి

- ఇరిగేషన్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి
- చెరువులపై నివేదికలు ఇవ్వాలి
- కలెక్టర్ సత్య శారద

ఖిలావరంగల్, అక్టోబర్ 1: జిల్లాలోని చెరువుల బఫర్, ఎఫ్టీఎల్ పరిధులను పరిశీలించేందుకు ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి నివేదికలు అందించాలని కలెక్టర్ సత్య శారద ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణితో కలిసి మంగళవారం ఆమె జిల్లాలో ఉన్న చెరువుల ఎఫ్టీఎల్, బఫర్ జోన్లపై సమీక్షించారు. చెరువులు ఆక్రమణకు గురైనందున వర్షం పడినప్పుడు వరదనీరు కాలనీల్లోకి చేరుతోందన్నారు. తద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తుచేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో చెరువులను తనిఖీ చేసి నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు. సమీక్షలో ఆర్డీవో కృష్ణవేణి, తహసీల్దార్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మైనింగ్ అధికారులతో సమీక్ష

జిల్లాలోని మైనింగ్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు క్షేత్రస్థాయిలో విచారణ చేసి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 34 మైనింగ్ అనుమతులు, లీజ్‌కు సంబంధించిన వివరాలను అందజేయాలని చెప్పారు. సమీక్షలో అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్డీవో కౌసల్యాదేవి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, మైనింగ్ ఏడీ రవి పాల్గొన్నారు.

రూ. 2261.85 కోట్ల రుణాలు మంజూరు చేశాం

ఖిలావరంగల్: ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 6642.62 కోట్ల రుణాల లక్ష్యం కాగా, జూన్ వరకు రూ. 2261.85 కోట్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ సత్య శారద అన్నారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో మంగళవారం 2024-25 మొదటి త్రైమాసిక డీసీసీ సమావేశం జరిగింది. పీఎం స్వనిధి పథకంలో భాగంగా ఇప్పటి వరకు 57,212 మంది వీధి వ్యాపారులకు మెప్మా ద్వారా రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. పంట రుణాలకు రూ. 1802.08 కోట్లు రైతులకు అందించాలని లక్ష్యం పెట్టుకోగా, జూన్ వరకు రూ. 351.16 కోట్ల రుణాలు అందించామన్నారు. భారీ, చిన్నతరహా పరిశ్రమలకు రూ. 997.63 కోట్లకు రూ. 541.51 కోట్ల రుణాలు అందజేశామన్నారు. స్వయం సహాయక సంఘాలకు రూ. 628 కోట్లకు రూ. 318.49 కోట్లు మంజూరు చేశామన్నారు. కార్యక్రమంలో ఎల్డీఎం హవేలి రాజు, యూనియన్ బ్యాంక్ డీఆర్‌హెచ్ మహేశ్, ఆర్బీఐ ఏజీఎం పల్లవి, నాబార్డ్ ఏజీఎం రవి, డీఆర్డీవో కౌసల్యాదేవి తదితరులు పాల్గొన్నారు.

5న ట్రైనింగ్ కమ్ ప్లేస్‌మెంట్ మేళా

పోచమ్మమైదాన్, అక్టోబర్ 1: ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం వరంగల్ ఆధ్వర్యంలో ఈ నెల 5న ప్రైవేట్ రంగంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ ఉమారాణి తెలిపారు. హిందూస్తాన్ కంప్యూటర్స్ లిమిటెడ్ మద్రాస్‌లో వంద డిజిటల్ ప్రాసెస్ అసోసియేట్స్ ఉద్యోగాలకు ట్రైనింగ్ కమ్ ప్లేస్‌మెంట్ జాబ్స్ కోసం 18 నుంచి 22 ఏళ్ల వయస్సు కలిగి ఉండాలని, ఇంటర్‌లో ఏదైనా గ్రూపులో 75 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని సూచించారు. అభ్యర్థులకు ట్రైనింగ్ కాలంలో ఏడాదికి రూ. 10,000, ఉద్యోగ సమయంలో రూ. 1.70 లక్షలు చెల్లిస్తారని తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ బయోడేటాతోపాటు విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో శనివారం ఉదయం 11 గంటలకు వరంగల్ ములుగురోడ్డులోని ప్రభుత్వ బాలుర ఐటీఐ ఆవరణలోని జిల్లా ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయంతో జాబ్‌మేళాకు హాజరు కావాలని సూచించారు. వివరాలకు 7569177071 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

'వయోవృద్ధుల పాత్ర చాలా కీలకం'

చెన్నారావుపేట, అక్టోబర్ 1: సమాజాభివృద్ధిలో వయోవృద్ధుల పాత్ర చాలా కీలకమని అధికారులు అన్నారు. ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలకేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ ఫణికుమార్, ఎంపీడీవో శ్రీవాణి, ఎస్సై రాజేశ్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ వృద్ధులకు చట్టపరమైన రక్షణ కల్పిస్తామన్నారు. వృద్ధుల సలహాలు కటుంబంతోపాటు సమాజాభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు. అనంతరం గ్రామంలోని సీనియర్ సిటిజన్లను సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షులు ఈగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ములుకసాంబయ్య, కోశాధికారి వరంగంటి కుమారస్వామి, సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న మండల అధికారులు

రోడ్డు